# ఒక రాత్రిలో

జి. ప్రభ

ఆ రోజు సాయంకాలం, మేఘాలను చీల్చుకొని వస్తున్న సూర్యకిరణ తేజాన్ని గురించి, మా ఉదయ మాట్లాడింది.

మేఘాలు, అలానే ఉన్నాయి, చీకటి వచ్చింది.

వెన్నెలా, వచ్చింది.

సూర్య కాంతి మాత్రం, సువర్ణ ఛాయనుండి తుంపటి బూడిదగా మారిపోయి, నల్లటి ఆకాశ గర్భంలో కలిసిపోయింది.

నేనూ, నా ఉదయా నిర్మల మనస్సుల్తో, మా భవిష్యత్తుల్ని గురించి, యోచించి యోచించి పడుకొని, నిదురపోయాం.

............

నేను, ఒక్కతెనే కూర్చొని యున్నాను.

అది పెద్ద భవనం.

నిశ్శబ్దం నా చుట్టూ మూగిగా తిరుగుతోంది.

నేను ఏదో రాసుకుంటున్నాను తీవ్రంగా!

తలుపు వద్ద శబ్దం.

ఎవరో, తలుపు తట్టారు!

నేను, తలుపు తెరచాను.

ఒకాయన.

పొడుగాంటి విగ్రహం.

వృద్ధాప్యం.

చక్కటి గడ్డం.

ఎవరో కాదు, ఎప్పుడో చూసిన జ్ఞాపకం.

ఆలోచించాను.

యోగి కాదు కదా!

జోగి ఏమో!

ఎవరైతే, ఏం......

నా వైపుకు తల ఎత్తాడు.

గాజు కళ్ళు మెరిసినై.

"మీరేనా, ప్రభావతి!"

"అవును!"

"రచనలు, రాసే......"

"అవునండి!"

"మీకోసం వచ్చాను."

"దయ చేయండి!"

వెళ్ళి కూర్చున్నాం!

మా చుట్టూ నిశ్శబ్దం, చలి.

నేను సగం రాసి, వదలిన కాగితాలు, మమ్మల్ని చూస్తున్నాయి!

"మీరు ఎక్కడినుంచి వస్తున్నారు?"

"పరలోకం!"

"నిజం......?"

"నిజం!"

"మీ పేరు!"

"టాగోరు"

"రబీంద్రనాథ్ టాగోర్!"

"అవును...ఆశ్చర్యం...?"

"అంత ముసలివారయ్యారేం!"

"మీరు, కలత చెందారు!"

"........"

"మానసికంగా..."

"అవును! నేను...సాధించా లనుకొన్నది చాల ఉంది. శాంతి శాంతి...శాంతి కావాలి, లోకానికి—కాని అశాంతి ప్రబలుతోంది...దేశంలో.

"నీవు రచనలు ప్రారంభించావట, సంతోషం.

"నా వెనుక, నీవు నా సందేశాల్ని అమలు పరుచు......

"నీ స్త్రీ లోకం, నీ స్త్రీ సమాజం, మరిచిపోకు!

"నీవు గొప్పదానివి కాగలవు".

"నేను వెళతాను. నీవు రచనలు సాగించి..."

"నాకు శాంతి చేకూర్చు..."

.........

ఆ తాత వెళ్ళగానే...మరో తాత.

“నీవా...“షా” తాతా!”

“అవును !”

“రా కూర్చో !”

“కూర్చుంటాను...”

“నీ రచనలు చదివాను !”

“ఊహుం...”

“నీ రచనలలో ఉత్తమ రచనలు చదివాను.”

“.........”

“చాలా బాగా ఉన్నై...”

“నీవు చేయాల్సింది చాలా వుంది.”

“కథలు, గేయాలు...ఎన్నో రచించాలి.”

“భవిష్యత్తు మీమీద ఆధారపడి వుంది !”

“నేను చేసింది చేశాను. ఇక నా ముందు మీరున్నారు. రచనలు సాగించండి. మీ అభిప్రాయాలను, నిర్మలంగా నిశ్చయంగా రాయండి. మీరు సమాజాన్ని విమర్శించండి. మీరు సత్యం, ధర్మం, న్యాయం అనుకున్న దానిని వదలకండి. మీ నమ్మకాలను సమాజంలో, ఏ ఒక వ్యక్తికోసంగాని చంపుకోకండి. మీ నమ్మకాలను అనుభవంలో పెట్టండి. ప్రబోధించండి. ఎదురొచ్చిన సమాజం మీద తిరగబడండి.

“నీలో, నీ భవిష్యత్ లో నాకు నమ్మకం వుంది...”

“.........”

“నీవు సాధించు—”

............

కళ్ళు తెరిచి, చూశాను.

టాగోరు లేడు, షా లేడు.

మంచు మాత్రం, మమ్మల్ని చుట్టి వుంది.

మా, ఉదయను లేపాను.

కలలు చెప్పాను, కథల్లా.

“నీ కోరికలు అవి. అందని కోరికలు కూడాను. అవే కలలైనాయి ! ఒక్క రాత్రిలో నీవు గొప్ప రచయిత్రి వయ్యావు ! ఒక్క రాత్రిలో...” అంది మా ఉదయ.


**S. S. S.**

భారతదేశమంతా వేనోళ్ళతో చాటుచున్నది.

**వినండి !**

పువ్వుపువ్వున మధువు పొదవలేదా తేటి
అటులే మీరును మీ ఆర్జనముల
సర్టిఫికెట్లలో చక్క జేయండి.
కొంగుబంగారము కొంచెము పెరుగును.
ఇవి పెరిగి మీకిచ్చు హెచ్చు మొత్తములు

నేషనల్
సేవింగ్సు
సర్టిఫికెట్లు

**బుద్ధిమంతుడుచేయు పొదుపరితనము**

12 సంవత్సరములలో

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| రు | 5 | లు | రు | 7-8 | లకు | పెరుగును. |
| రు | 10 | లు | రు | 15 | లకు | ,, |
| రు | 50 | లు | రు | 75 | లకు | ,, |
| రు | 100 | లు | రు | 150 | లకు | ,, |
| రు | 1,000 | లు | రు | 1,500 | లకు | ,, |
| రు | 5,000 | లు | రు | 7,500 | లకు | ,, |

దొంకు చోట్లు — పోస్టాఫీసులు, సేవింగ్సు బీరోలు,
అధికారముపొందిన ఏజెంట్లు.

A. A. & S. N. S. 9